విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 15, మే 2023

వ్యవసాయ సహకార సంఘం సొసైటీ ఆర్థిక అభివృద్ధి దిశగా అడుగులు

విశాలాంధ్ర - విడపనకల్లు : మండలంలో విడపనకల్లు వ్యవసాయ సహకార సంఘం సొసైటీలో ఆర్థిక అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుంది అని విడపనకల్లు వ్యవసాయ సహకార సంఘం సొసైటీ చైర్మన్ బి. శ్రీరాములు ఆదివారం పత్రిక సమావేశంలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ విడపనకల్లు రైతు సేవా సహకార సంఘం చైర్పర్సన్‌గా బాధ్యతలు చేపట్టి భారతీయ స్టేట్ బ్యాంక్ ఆర్థిక సహకారంతో నడుస్తున్న సంఘమును రైతు వడ్డీ శాతం ఎక్కువగా ఉండటంతో రైతులు సంఘం నుండి బయటికి వెళ్తున్న సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి సహకారంతో చైర్పర్సన్ వారు స్టేట్ బ్యాంక్‌లో ఉన్న సంఘం యొక్క ఉన్న అప్పులు 42లక్షలు పూర్తిగా వడ్డీతో సహా చెల్లించి ఏడి సీసీ బ్యాంకు వారి ఆర్థిక సహాయమును కోరిన ఎడిసిసి బ్యాంక్ పరిధిలోకి చేర్చడం జరిగింది. ఏడీసీసీ బ్యాంకుకు మారిన తర్వాత సంఘం సభ్యులందరూ ఎడిసిసి బ్యాంక్‌లో చర్చి దాదాపు 303 మంది రైతులు దాదాపు మూడు కోట్ల పద్నాలుగు లక్షల 78వేల రూపాయలు పంట రుణా లను తీసుకోవడం జరిగింది. అలాగే పాల్తూరు విడపనకల్ రైతు విక్రయ కేంద్రాల ద్వారా సుమారు రెండు కోట్ల వరకు ఎరువులు విక్రయ వ్యాపారం చేయడం జరిగిందని, సేల్స్ మేన్కు జీతాలు ప్రతి నెల ఇస్తున్నాం అని సొసైటీ లాభాల దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. అయితే ఇక్కడ పనిచేస్తున్న మాజీ సీఈవో సొసైటీ రైతులకు సొసైటీ పై చైర్మన్ పై అసత్య ప్రచారాలు చేస్తూ సొసైటీని నష్టల దిశగా తీసుకుని వెళ్లారు. మాజీ సొసైటీ సీఈఓ నారాయణస్వామి గత ఐదు సంవత్సరాలుగా బాధ్యతలు చేపట్టి దాదాపు సొసైటీలో ఉన్నటువంటి జీతాలు తన కుమారుడి తన పేరు మీద ప్రతి నెలకు 50వేల రూపాయలు సొసైటీ జీతం తీసుకుంటున్నాడు. సొసైటీకి సంబంధించిన రెండుద్విచక్ర వాహనాలను కూడా అమ్ముకొని దానికి వచ్చిన నగదును కూడా తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం అయితే సొసైటీకి సంబంధించిన 14 సెంట్లు స్థలములు పంచాయతీ ఇవ్వగా ఆ స్థలం ఎక్కడ వుందో కూడా తెలియడం లేదు. మాజీ సీఈఓ నారాయణస్వామి హయాంలో 70లక్షల మేరకు అవి నీతి చేసుకున్నట్టు ప్రాథమిక విచారణ వెల్లడైంది. విచారణ అధికారి రమణ మాధవి విచారణ చేయగా 2018-19 స్టాక్ లేదన్నారు. 2020 21వ సంవత్సరం కి ఆడిట్ రిపోర్ట్ 44 లక్షలు స్టాక్ లేదని తేలింది. మొత్తం 75 లక్షల వరకు అవినీతి జరిగినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. అయితే ప్రస్తుత సొసైటీ చైర్మన్ బి. శ్రీరాములు సొసైటీ ఆర్థిక వ్యవసాయ రంగం ముందుకు సాగుతోంది అని,సొసైటీ శ్రీరాములు రైతులకు పూర్తి స్థాయిలో ఎరువులను అందుబాటులో ఉన్నాయి అని, మాజీ సీఈఓ నారాయణస్వామి, అవద్ధపు అసత్యపు ప్రచారాలు చేస్తూ రైతులకు మాటను చెబుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. అయితే వీటన్నిటి పైన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి వీటన్నిటిని తీసుకెళ్లగా మాజీ సీఈఓ నారాయణస్వామి పై రికవరీ కూడా జరుగుతున్నట్లు చైర్పర్సన్ శ్రీరాములు తెలిపారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : అనంతపురము నగర

పరిధిలోని జగనన్న లే అవుట్లలో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని వార్డు అమెనిటీస్ సెక్రెటరీలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం స్థానిక మునిసిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వార్డు అమెనిటీస్ సెక్రెటరీలతో జిల్లా కలెక్టర్ సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిద్దారామపురం, కోడిమి, ఆలమూరు లే అవుట్లలో రూఫ్ లెవెల్‌కు వచ్చిన ఇళ్లను పూర్తి చేయాలన్నారు. కాంట్రాక్టర్లు, కూలీలు, లబ్ధిదారులతో ప్రతి రోజూ సమీక్ష చేసుకోవాలని సూచించారు. పట్టణంలో ఇళ్ల నిర్మాణాలు వేగం పెంచేందుకు మరింత మంది అమెనిటీస్ సెక్రెటరీలకు బాధ్యతలు అప్పగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆన్సెట్ సీఈవో కేషవనాయుడు, ఆర్డీవో మధుసూదన్, మునిసిపల్ కమిషనర్ రమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడకలు

విశాలాంధ్ర - ఉరవకొండ : ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ జన్మదిన వేడుకలను ఉరవకొండలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కేశవ్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గం ప్రజలు తనను ఎంతో ఆదరించారని వారి యొక్క ప్రేమ అభిమానాలను తాను మరువ లేనన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా వచ్చిన పార్టీ నాయకులు కార్యకర్తలు కేశవ్ కు పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే కేశవ్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని నాయకులు కార్యకర్తలు ఆకాంక్షించారు. పట్టణంలోని అనాధ బాలుల ఆశ్రమం లో ఎమ్మెల్యే కేశవ్ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - విడపనకల్లు : మండలంలో ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ జన్మదిన వేడుక సందర్భంగా వేల్పుమడుగు గ్రామంలో ఆదివారం ఆంజనేయ దేవస్థానంలో ఉరవకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ జన్మదిన సందర్భంగా గ్రామ సర్పంచ్ తిప్పారెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ మరియు తెదేపా నాయకులు కలిసి ఆలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. టిడిపి మండల కన్వీనర్ గిడ్డి మారయ్య, టిడిపి హనుమంతు, సర్పంచులు బి.చంద్రశేఖర్‌చ తిమ్మరాజు, తిప్పరెడ్డి, జనార్ధన్ నాయుడు, కరణం రాజస్వామి, పలువురు తెదేపా యువ నాయకులు పాల్గొని కేక్ కట్ చేశారు.

రాకెట్లలో పట్టపు దేవర

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ మండలం రాకెట్ల గ్రామంలో ఆదివారం రాకెట్ల స్వామి మహా సామ్రాజ్య పట్టపు దేవర కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. చాబాల ఆలుమత గురువు రేవణసిద్దేశ్వర స్వామి ఆధ్వర్యంలో గంగ పూజా, దేవతా గ్రామోత్సవం, దేవత నల్లకంబడి పూజ,ఎల్లమ్మ పూజ పట్టపు దేవర కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈనెల 13 నుంచి ప్రారంభమైన ఈ పూజా కార్యక్రమాలు 15వ తేదీ వరకు జరుగుతాయని ఆలయ అర్చకులు తెలిపారు. విశిష్ట దేవత మూర్తులు అయిన పెద్ద రాకెట్లప్ప స్వామి చిన్న రాకెట్లప్ప స్వామి సిద్దేశ్వర స్వామి కౌకుంట్ల, ఆవుల వశికిరప్ప స్వామి కౌకుంట్ల, మరియు చాబాల రేవన సిద్దేశ్వర స్వామిల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెంచాల అక్షింతల గోత్రం వారు మరియు విశ్రాంతి కస్టమ్స్ ఆఫీసర్ వచ్చి వెంకటస్వామి, ఆలయ పూజారులు ధనరాజు, చంద్రశేఖర్, కుల పెద్దలు గ్రామస్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

చిరుత దాడిలో 11గొర్రెలు మృతి

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్ : మండలంలోని కాశీపురం గ్రామంలో ఆదివారం తెల్లవారు జామున మదికేరి నాయుడుకు చెందిన11 గొర్రెల మీద చిరుత దాడి చేయడం జరిగింది. చిరుత దాడిలో దొడ్డిలో ఉన్న 11 గొర్రెలను మెడ బాగానా కొరికి వేస్తూ ఎక్కడికక్కడ చెల్లాచెదురుగా పడి ఉండడం చూసి గొర్రెల యజమాని కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనలో చెందారు. అటవీ శాఖ అధికారులకు చిరుత సంచారం పై గ్రామస్తులు పలుమార్లు తెలియజేసిన చర్యలు తీసుకోలేదని, అటవీశాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చిరుతను తరలించడానికో లేదా చిరుతన వేరే చోట వదిలి వెయ్యడానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గొర్రెల కాపరులు, గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాశీపురం కొండలో పశువులు, గొర్రెలు మేపడానికి వెళ్లిన చాలా సందర్భాల్లో చిరుత పశువుల మీద, గొర్రెలమీద దాడి చేయడానికి వచ్చిన పశువులు కాపర్లు తరిమి వేయడం పలు సందర్భాల్లో జరిగింది. కనీసం ఇప్పటికైనా చిరుత బంధించి తగు చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు. చిరుత సంచారంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. గొర్రెలే జీవనాధారంగా బ్రతుకుతున్న యజమాని 11గొర్రెల మృతితో 1లక్ష రూపాయిల వీలువ చేసే గొర్రెలు కావడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. గొర్రెలవల్లే జీవన ఆధారంగా బ్రతుకుతున్న ఆ యజమానిని ప్రభుత్వం అటవీశాఖ అధికారులు అన్ని విధాలుగా ఆదుకోవాలని గొర్రెల యజమాని కోరడం జరిగింది.

నేడు పాండురంగని రథోత్సవం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : మండలంలోని ఉంతకల్లు గ్రామంలో నేడు సోమవారం సాయంత్రం రుక్మిణి పాండురంగ స్వామి రథోత్సవం నిర్వహిస్తున్నట్లు ధర్మకర్త హనుమంత రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం ముందుగా స్వామివారి స్వామివారికి విశేష పూజలు జరిపించి ప్రారంభిస్తున్నట్లు, తిరిగి సాయంత్రం స్వామివారి రథోత్సవం జరుగుతుందని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు కావాలన్నారు.

రైతు సంక్షేమమే వైసీపీ లక్ష్యం

విశాలాంధ్ర - బ్రహ్మసముద్రం : రైతు సంక్షేమమే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో మార్కెట్ యార్డ్‌లో నూతన మార్కెట్ యార్డ్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నుకొని వారు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో రైతులకు అన్ని విధాల న్యాయం చేసిన ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దేనిని నూతనంగా ఎన్నికైన తిమ్మ రాజమ్మ వై చైర్మన్గా రామ్మోహన్ యాదవులు రైతుల కోసం నిరంతరం పని చేయాలని వారు పేర్కొన్నారు.

అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - కూడేరు : ఇటీవల కురిసిన అకాల వర్షాలతో రైతులు సాగుచేసిన పంటలు పూర్తిగా నష్టపోయారని, వారిని ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నప్ప యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు బి.గోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కూడేరులోని సీపీఐ కార్యాలయంలో వారు మాటాడుతూ వాణిజ్య పంటలు ఆహార ధాన్యాలు, జొన్న,కొర్ర, వరి, ఉద్యాన పంటలైన అరటి, మామిడి, చీని, బొప్పాయి తదితర పంటలు పూర్తిగా నష్టపోయారని, వారిని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలన్నారు. ఆహార ధాన్యాలకి 50,000, వాణిజ్య పంటలకు 75000, ఉద్యాన పంటలకు లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పంట నష్టపోయిన 15 రోజుల్లోనే అంచనాలు వేసి నష్టపరిహారం చెల్లించి చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వము నెలల గడుస్తున్న ఇంతవరకు ఊసే లేదన్నారు. పత్రికల ఆధారంగా పంట 200 కోట్లు నష్టపోతే అధికారులు మాత్రమే 40కోట్లు 50కోట్లు నష్టపోయారని చెబుతున్నాం న్నారు.అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి,అంచనాల వేయాలన్నారు. దురదన పంట నష్ట పరిహారం చెల్లిస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందన్నా రు. గత ప్రభుత్వంలో మైక్రో ఇరిగేషన్ పథకం ద్వారా 890 కోట్లతో పనులు చేపట్టాలన్నారు. ఆ పనుల 70% వరకు పూర్తయి అన్నారు. మిగిలిన 30% పెండింగ్ ఫనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ పనులు పూర్తయితే కోస్తా ప్రాంతం తలదన్నే విధంగా ఉంటుందన్నారు. రైతు సమస్యల పరిష్కారణకై నేడు కలెక్టరేట్ ఎమ్మార్వో ఆఫీస్ ల ముందు జరుగు ధర్నాలకు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. సీపీఐ తాలూకా కార్యదర్శి జై మల్లికార్జున, సహకార దర్శి మనోహర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు రమణ, సీపీఐ మండల కార్యదర్శి నారాయణమ్మ, వ్యవసాయకార్మిక సంఘం మండల నాయకులు మలరాయుడు పాల్గొన్నారు.

డి.హీరేహాళ్ : గత ఖరీఫ్ ప్రస్తుత రబీ సీజన్లో అధిక అకాల వర్షాలకు పూర్తిగా పంట నష్టపోయిన రైతులందరికీ బీమా ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలని ఏపి రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం. మల్లికార్జున డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక పార్టీ నాయకులతో కలిసి పార్టీ కార్యాలయంలో పత్రిక పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. మాట్లాడుతూ రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో 15వ తేదీన జిల్లాలోని అన్ని తాహసిల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించుచున్నట్లు తెలిపారు. గత ఖరీఫ్‌లో అతివృష్టి అనావృష్టి వల్ల వేరుశనగ, కంది, పత్తి, మిరప, పండ్లతోటలు పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు. 15వ తేదీన తహసిల్దార్ కార్యాలయాల ఎదుట పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలను నిర్వహిస్తుందని, ఈ ధర్నా ఈ ధర్నాలకు మండల వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని రకాల పంటలు పండించే రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

సంఘీభావ పాదయాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో పాదయాత్ర చేస్తున్న సందర్భంగా సోమవారం రోజుకి ఆయనకు సంఘీభావంగా మాజీమంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కాల్వ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నేడు గుమ్మగట్ట మండలం నుండి రాయదుర్గం పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వరకు పాదయాత్ర చేపడుతున్నట్లు ఈ పాదయాత్రను బొమ్మనహాళ్ మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని టిడిపి మండల కన్వీనర్ బలరాం రెడ్డి కోరారు. నారా లోకేష్ చేస్తున్న పాదయాత్రకు సంఘీభావంగా రాయదుర్గంలో పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. తెలుగుదేశం నాయకులందరూ పాల్గొనాలని కోరారు.

16న రైతులకు శిక్షణ

విశాలాంధ్ర - బుక్కరాయసముద్రం : ఆచార్య ఎన్జీ రంగారావు వ్యవసాయ విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లి కె.వి.కె ఆధ్వర్యంలో మంగళ వారం ఉదయం 10 గంటలకు శ్రీగంధం పై రైతులకు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ బెంగళూరు (ఐ డబ్ల్యూ ఎస్ జి వారి సహకారంతో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ ఎన్ మల్లేశ్వరి తెలిపారు. రైతులందరూ ఈ కార్యక్రమానికి వచ్చి జయప్రదం చేసి.. శ్రీగంధం యాజమాన్య పద్ధతులు, సాగులో అనుసరించవలసిన మెలుకులు, సందేహాలను శాస్త్రవేత్తలు డాక్టర్ సందీప్ చక్రవర్తి, గిరిబాబు రైతులతో ముఖాముఖిగా మాట్లాడి నివృత్తి చేయనున్నారని పేర్కొన్నారు.

పూర్వ విద్యార్థులు అపూర్వ కలయిక

విశాలాంధ్ర - బొమ్మనహాళ్ : రెండున్నర దశాబ్దాల తరువాత ఆనాటి విద్యార్థులు ఒక్కటయ్యారు. ఒకరిని ఒకరు ఆప్యాయంగా పిలిచుకున్నారు. ఆడారు.. పాడారు. ఆ నాటి మధుర స్మఅతులను, చిలిపి తగాదాలను జ్ఞాపకం చేసుకున్నారు. తమ కుటుంబసభ్యుల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. 1997-98 బ్యాచ్ అప్పటి పదవ తరగతి పూర్వ విద్యార్థులు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం కలిశారు. రెండున్నర దశాబ్దాల తరువాత ఆ బ్యాచ్‌కు చెందిన మల్లన్న, ఇస్మాయిల్ తదితర మిత్రబృందం అందరి పేర్లు చిరునామాలు సేకరించారు. 26ఏళ్ల తర్వాత ఆ నాటి విద్యార్థులు ఒక్కటయ్యారు. ఒకరిని ఒకరు ఆప్యాయంగా పిలిచుకున్నారు. ఆడారు. పాడారు..ఆ నాటి మధుర స్మృతులను, చిలిపి తగాదాలను జ్ఞాపకం చేసుకున్నారు. తమ కుటుంబ సభ్యుల బాగోగులుఅడిగితెలుసుకున్నారు. ఆనాటి గురువులకు శాలువాలతో పూలమాలతో సత్కరించారు.

ఉరవకొండ : ఉరవకొండ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-97 పదవ తరగతి చదివిన బ్యాచ్ విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. పూర్వ విద్యార్థులు అందరూ ఒకచోట కలిసి నాటి జ్ఞాపకాలను నెమరే సుకున్నారు ఒకరికి నొకరు యోగక్షే మాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చదువు చెప్పిన గురువులైన మార్టిన్ శ్రీపతి, శ్రీనివాసులు, నాగరాజు, నారాయణప్ప,యాసిన్,రాజేశ్వరి ప్రమీలాలను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 25 సంవత్సరాల తర్వాత కూడా గురువులను గుర్తుంచుకొని సన్మానించడం అభినందనీయం అన్నారు. తమతో చదువుకున్న విద్యార్థులు

అందరూ కూడా ఉన్నత స్థానాలలో ఉండాలని వారు మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు యుగంధర్,రమేష్,రామాంజనేయులు,జయరాం,హంపయ్య,,లెనిన్,నూర్, అన్వర్ వీరితో పాటు 97సంవత్సరం బ్యాచ్‌కు సంబంధించిన పూర్వ విద్యార్థులందరూ కూడా ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - యాడికి : మండల కేంద్రంలోని చింతవనం ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలలో మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఉప సర్పంచ్ కాసా చంద్ర మోహన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా మండల పరిధిలోని చింతలాయపల్లి గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయస్వామి గుడిలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నా బొంబాయి రమేష్ నాయుడు, ఉప సర్పంచ్ కాస చంద్రమోహన్ లకు గ్రామానికి చెందిన జక్కిరెడ్డి మధుసూదన్ రెడ్డి పూల మాలలతో సన్మానించిన ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్‌ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు గొద్దు మర్రి రామమోహన్, కోట చౌదరి, జక్కిరెడ్డి మధుసూదన్ రెడ్డి, పేరం దేవేంద్ర రెడ్డి,శశిధర్, దూద్ వలి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

16న ఉపాధి హామీ పథకంపై సమీక్ష

విశాలాంధ్రబ్యూరో - అనంతపురం : ఈనెల 16న ఏపి పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జునరెడ్డి అనంతపురం జిల్లాలో పర్యటించనున్నట్లు ఆధికారిక సమాచారం. గ్రామ సచివాలయాల తనిఖీ,ఉపాధి హామీ పథకంపై సమీక్ష, జగనన్న కాలనీలు,పంచాయతీ రోడ్ల నిర్మాణాలు, గ్రామీణ ప్రాంతాల్లో నీటివసతిపై సమీక్ష తదితర కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలుస్తోంది. మే 17న జిల్లా లైబ్రరీ సమ్మర్ క్యాంపులో ఆయన పాల్గొంటున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి.

నేడు ఏపీ ఈపీసెట్ పరీక్ష

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ : ఏపీ ఈపీసెట్ 2023 ఆన్లైన్ పరీక్ష సోమవారం ఉదయం వేళల 7:30 నుండి 9:30 వరకు,మధ్యాహ్నం ఒకటిన్నర నుండి మూడు గంటల వరకు రెండు సెషన్లలో పరీక్ష ప్రారంభం కానున్నది. ఏపీ, తెలంగాణలో సికింద్రాబాద్, ఎల్బీనగర్ సహా 47 పట్టణాల్లో,136 పరీక్ష కేంద్రాలలో పరీక్షను నిర్వహించేందుకు అధికారులు సిద్ధం చేశారు. హాల్ టికెట్లో తప్పిదాలు ఏవైనా సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్ ద్వారా ఫోను లేదా ఈమెయిల్ ద్వారా సంప్రదించాలని కోరారు. ఆన్లైన్ సర్వర్ సమస్యలు ఎదురైతే వెంటనే అక్కడే ఉన్న ఇన్విజిరేటర్లకు తెలియజేయాలని విద్యార్థులకు సెట్ చైర్మన్, ఉపకులపతి ఆచార్య జింక రంగా జనార్ధన్ పేర్కొన్నారు. నేటి నుండి 18వరకు ఇంజనీరింగ్, 22నుండి 23వరకు అగ్రికల్చరల్, ఫార్మసీ విద్యార్థులకు ఆన్లైన్ ద్వారా పరీక్ష జరగనుంది. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి అరగంట ముందే చేరుకోవాలని దీనివల్ల మానసిక ఒత్తిడి గురికాకుండా ఉంటారని విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి విజయ ఫలాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

వివాహ రిసెప్షన్‌కు హాజరైన జెసి ప్రభాకర్ రెడ్డి

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలోని గుండా నాగరాజు కుమార్తె మంజుల దేవి, ఆదిశేషుల వివాహానికి తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఆదివారం హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం స్థానిక తెలుగుదేశం నాయకులతో సమావేశమై స్థానిక రాజకీయ పరిస్థితుల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, రవి కుమార్ రెడ్డి, నాగ ముని రెడ్డి, తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ పరిమి చరణ్, మాజీ ఎంపీటీసీ దడియాల ఆదినారాయణ, మదమంచి శివ, నీలకంఠారెడ్డి, మెకానిక్ లక్ష్మణ్, పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీలపై దాడులను కట్టడి చేయండి

విశాలాంధ్ర - రాప్తాడు : ప్రస్తుత తరుణంలో దళిత,గిరిజనులపై జరుగుతున్న దాడులను కట్టడి చేయాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి కోరారు. దళిత, గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆదివారం అనంతపురం రూరల్ వెంకటశివారెడ్డికి రాప్తాడులో వినతి పత్రం అందజేశారు. అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకట శివారెడ్డిని గారిని కలిసి అందజేశారు. అనంతరం హరి విలేకరులతో మాట్లాడారు. భూములు, ఇల్లు, గడ్డివాముల సమస్యలు అధికంగా ఉన్నాయని చివరకు స్మశాన వాటికలను కూడా వదలడం లేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ కుల వివక్షత పాటిస్తున్నారని...స్వేచ్ఛ, సమానత్వం కావాలన్నందుకు దాడులకు తెగబడుతున్నారని వాపోయారు. న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వెళితే కౌంటర్ కేసులు నమోదు చేయడం అన్యాయమన్నారు. మహిళల మాన ప్రాణాలకు రక్షణ లేదని, అత్యాచారం చేసి, మానవత్వం లేకుండా ప్రాణాలు తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో విచారణ వేగవంతం చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కుల వివక్షత చూపడం నేరమని గ్రామాల్లో సామాజిక సదస్సులు నిర్వహించాలని కోరారు. జేఏసీ నాయకులు పూసల మధు, హంపాపురం శివ, రేకులకుంట రామాంజనేయులు, గాండ్లపర్తి నల్లప్ప, లక్ష్మన్న, కుల్లాయప్ప, రాజు, బాల, రామకృష్ణ, గోపాల్ పాల్గొన్నారు.

సచివాలయ ఇన్‌చార్జుల సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-రాప్తాడు : మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసి రాష్ట్రంలో అనంతపురం జిల్లాను మొదటి స్థానంలో నిలపడం హర్షణీయమని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వారి సేవలను కొనియాడారు. అనంతపురంలో గ్రామ రాప్తాడు నియోజకవర్గంలోని గ్రామ సచివాలయాల ఇన్చార్జులకు ఆదివారం సన్మాన కార్యక్రమాన్ని జిల్లా ఇన్చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. వారితోపాటు శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, జెడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, రాప్తాడు నియోజకవర్గ పరిశీలకులు బుల్లెట్ సురేష్ హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అతితక్కువ కాలంలోనే విస్తృతంగా ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం అభినందనీయం. ఇంతే బాధ్యతగా ముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సీఎం వైఎస్ జగన్ తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థ ద్వారా నేరుగా ప్రజల వద్దకే పరిపాలన చేరిందన్నారు. మన సీఎంగా అమలు చేస్తున్న పథకాలను ఇతర రాష్ట్రాలు మోడల్‌గా తీసుకుని మేనిఫెస్టోలో పెడుతున్నారన్నారు. దివంగత వైఎస్ఆర్ తీసుకొచ్చిన ఆరోగ్యశ్రీ పథకం ప్రస్తుతం అనేక రాష్ట్రాల్లో అమలవుతోందన్నారు. వలంటీర్ల వ్యవస్థ చాలా ఆదర్శనీయమైందని స్వయంగా పీఎం మోడీనే చెబుతున్నారన్నారు. గత సీఎం అస్తవ్యస్త పాలనతో రూ.2.50లక్షల కోట్లు అప్పులు చేశారని విమర్శించారు.చంద్రబాబు మోసాలు, వైఎస్ జగన్ పేదల కోసం చేస్తున్న మంచిని జేసీఎస్ ఇన్‌చార్జ్‌లు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. క్రమశిక్షణ కల్గిన నాయకుడు కాబట్టే జగన్ ప్రభుత్వానికి వస్తున్న ప్రతి రూపాయినీ ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నారన్నారు. ప్రతిపక్షాల గొంతు పెద్దది. వారికున్న విస్తృత అనుకూల మీడియాతో ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేయిస్తున్నారన్నారు.మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తండ్రి కలిసిన తోపుదుర్తి ఆత్మరామి రెడ్డి కలిశారు.

మానవత్వం చాటుకున్న మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - బ్రహ్మసముద్రం : మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లు గ్రామం సమీపాన ఆదివారం ద్విచక్ర వాహనం ప్రమాదానికి గురైంది. ముదిగల్లు గ్రామానికి చెందిన దంపతులు కళ్యాణదుర్గం వెళుతుండగా కుక్క అడ్డు రావడంతో అందులో ఉన్న చిన్న బాలుడు జగదీష్ కిందపడి గాయాలు కాగా అటుగా వస్తున్న మాజీ ఎమ్మెల్యే చౌదరి గమనించి మానవత్వంతో కళ్యాణదుర్గం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించి మానవత్వం చాటుకున్నారు. చికిత్స అందించిన డాక్టర్లు ఇలాంటి ప్రాణాపాయ స్థితి లేదని పేర్కొన్నారు. సహాయం చేసిన మాజీ ఎమ్మెల్యేకి గ్రామస్తులు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

కారు బోల్తా...మహిళకు గాయాలు

విశాలాంధ్ర-విడపనకల్లు : మండల పరిధిలోని 67వజాతీయ రహదారి గడేకల్, హంచనహాల్ గ్రామ సమీపంలో లోని మారెమ్మ ఆలయం సమీపంలో గుత్తి నుంచి బళ్లారి కి వెళ్తుండగా గడేకల్ గ్రామ సమీపంలో కారు వేగంగా రావడంతో అదుపుతప్పి బోల్తా పడింది. ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకుండా సురక్షితంగా బయటపడ్డారు. అందులో సరితా అనే మహిళ తీవ్రంగా గాయపడింది. ఆమెను బళ్లారి ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

వడదెబ్బతో సొమ్మసిల్లిన గుర్తుతెలియని వ్యక్తి

విశాలాంధ్ర-బ్రహ్మసముద్రం: మండల పరిధిలోని వర్లి గ్రామంలో ఆదివారం ఓ గుర్తు తెలియని వ్యక్తి సొమ్మసిల్లి పడిపోయాడు. గమనించిన గ్రామస్తులు మానవత్వంతో సమీప ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందజేశారు. అయితే ఈ వ్యక్తి ఎవరనేది గ్రామస్తులకు తెలియదన్నారు. చికిత్స అందించిన డాక్టర్లు వడదెబ్బతో మాత్రమే స్పృహ కోల్పోయాడని ప్రాణాపాయ స్థితి లేదని పేర్కొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 15, మే 2023

చదువులో పట్టుదల ఉంటే విజయం తథ్యం

విశాలాంధ్ర - ధర్మవరంటౌన్ : పదవ తరగతి 2022-23

సంవత్సరపు పరీక్షా ఫలితాలలో సత్యసాయి జిల్లాలో గల ధర్మవరం పట్టణంలోని కాకతీయ విద్యా నికేతన్ పాఠశాల విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణులై మంచి గుర్తింపును తేవడం జరిగిందని,చదువులో పట్టుదల ఉంటే విజయం తథ్యమని అని జేఎన్టీయూ ప్రొఫెసర్.. టి. నారాయణ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం కాకతీయ విద్యా నికేతన్ పాఠశాలలో అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ నారాయణరెడ్డి హాజరు కావడం జరిగింది.ప్రొఫెసర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణతో ప్రణాళిక బద్ధంగా కష్టపడితు, ఇష్టపడి చదివినప్పుడే భవిష్యత్తులోఉన్నత స్థాయికి చేరుకోగలుగుతారని తెలిపారు. నూరుశాతం ఫలితాలు సాధించిన ఈ పాఠశాల ఉపాధ్యాయులను, ప్రిన్సిపాల్, కరస్పాండ్లను,ప్రోత్సహించిన తల్లిదండ్రులను వారు ప్రత్యేకంగా అభినందించారు. సత్యసాయి జిల్లాలోని ఉత్తీర్ణతను సాధించుటలో అగ్ర గామిగా నిలవడం పట్ల వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఫౌండర్ రామిరెడ్డి, కర్రీస్పాం డెంట్ నిర్మల జయచంద్ర రెడ్డిలు మాట్లాడుతూ పాఠశాల టాపర్గా భవిష్య రెడ్డి (583), రెండవ స్థానములో బి. చంటి (582), తృతీయ స్థానంలో బి. బిందు (579), మిగిలిన 45 మంది విద్యార్థినీ విద్యార్థులు కూడా మంచి మార్కులతో ప్రతిభ కనబరిచారని తెలిపారు. పాఠశాలకు ఇది మరుపు రాని రోజు అని వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. తదుపరి విద్యార్థులందరికీ మెమెంటోలను బహుకరించారు. డైరెక్టర్లు సూర్యప్రకాశ్ రెడ్డి, పద్మ, ఉపాధ్యాయ బృందం, బోధ నేతల బృందం, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ ఎంపీ దిష్టిబొమ్మ దగ్ధం

విశాలాంధ్ర - చిలమత్తూరు రూరల్ : సత్యసాయి జిల్లా లేపాక్షిలో ఆదివారం మహిళ క్రీడాకారిణుల పై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి రెజ్లింగ్ ఫెడరేషన్ చైర్మన్ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ దిష్టిబొమ్మను ఎస్ ఐ ఎఫ్ డబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పద్మావతి, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేంద్ర, లేపాక్షి ప్రధాన రహదారిలో మహిళా సంఘాల సభ్యులతో ర్యాలీగా వెళ్లి ఎంపీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఇందులో భాగముగా మహిళా ఐక్యత వర్ధిల్లాలి, మోదీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. వారు మాట్లాడుతూ భారతదేశ కీర్తిని ప్రపంచ దేశాల వ్యాప్తంగావిస్తరించేలామహిళా క్రీడాకారిణులు ఒలంపిక్స్, కామన్వెల్త్ పోటీలలో పథకాలు సాధిస్తుంటే వారిని అభినందించాల్సింది పోయి, లైంగిక వేధింపులకు పాల్పడడం, దుర్మార్గం అంటూ విమర్శించారు. అలాంటి వారిపై ప్రధాని మోడీకి ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకోకపోవడం దారుణం అన్నారు. అంతేకాక వారి కుటుంబాలు పై దాడులు దౌర్జన్యాలు చేస్తున్న పట్టించుకోకుండా,ఎంపీని కాపాడు కొనేందుకు బాధిత కుటుంబ సభ్యులపై బెదిరింపులు చేయడం, ఆర్థికంగా సహకరిస్తామని ఆశ పెట్టడం చేస్తున్నారన్నారు. ఈ విషయంపై దేశవ్యాప్తంగా క్రీడాకారులు, రైతు సంఘాలు, మహిళా సంఘాలు ఆందోళన చేస్తున్నను కేంద్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని భారతదేశంలో బిజెపి పాలన కుళ్ళు కుతంత్రాలు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నది. ఇలాంటి వారిపై ప్రజలు బుద్ధి చెబుతారని విమర్శించారు. కావున వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు,ఎన్ఎఫ్ఐ డబ్ల్యు మహిళా సమాఖ్య జిల్లా మహిళా కన్వీనర్ జయలక్ష్మి, లక్ష్మి, ఆదిలక్ష్మి, సంపూర్ణమ్మ, ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శి నరసింహ, వెంకటేష్,సీపీఐ నాయకులు రమణ, చంద్ర, కదిరెప్ప, వెంకటేష్, నియాకత్,నారాయణ, పాల్గొన్నారు.

ప్రపంచంలో అన్నిటికన్నా విలువైనది అమ్మ ప్రేమ

విశాలాంధ్ర - ధర్మవరంటౌన్ : ప్రపంచంలో అన్నిటికన్నా విలువైనది, అమూల్యమైనది, అనంతమైనది అమ్మ ప్రేమ మాత్రమేనని ఆర్డీఓ తిప్పే నాయక్ పేర్కొన్నారు. ఆదివారం మాతృ దినోత్సవ సందర్భంగా పలు విషయాలను వారు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒత్తిడికి లోనైనా మనసుకు, భారమైన హృదయానికి, ఉపశమనం తల్లి ఒడి మాత్రమేనని ఇది స్వర్గము కంటే గొప్పదని వారు తెలిపారు. కమ్మనైన అమ్మ ప్రేమను

కుటుంబ సభ్యులందరికీ పంచుతుందని, ఇందులో విభేదాలు పిల్లల విషయంలో ఉండవని స్పష్టం చేశారు. సృష్టికి మూలం అమ్మ, అమ్మ లేకపోతే జననం, గమనం లేదు, అసలు సృష్టి లేదు అని తెలిపారు. ప్రాణం పోసేది దైవమైతే, ఆ ప్రాణాన్ని మోసేది అమ్మ మాత్రమేనని తెలిపారు. నీ చుట్టూ ఎన్ని బంధాలు ఉన్నా, అమ్మ అనే బంధం అతి ముఖ్యమైనదని వారు తెలిపారు. ప్రపంచంలో నేటికీ అమ్మస్థానం గొప్పదని, కీలక పాత్ర వహిస్తోందని తెలిపారు. తల్లిదండ్రులు తమ ఆస్తిని కుటుంబంలోని బిడ్డలందరికీ పంచినప్పుడు, జీవితకాలం వారిని చూసుకోవలసిన బాధ్యత కుటుంబంలోని బిడ్డలదేనని తెలిపారు. తల్లిదండ్రులు దైవంతో సమానమని,అటువంటి వారిపైన దాడులు, హింసలు చేయడం దారుణమన్నారు. అలాంటి వారిని చట్టం ప్రకారం శిక్షించాల్సిన బాధ్యత అందరి మీద ఉందని తెలిపారు. ఏది ఏమైనా తల్లిదండ్రుల ఆశీస్సులు ఉన్నప్పుడే, కుటుంబంలోని బిడ్డలుసుఖశాంతులతో మెలుగుతారన్నది నేడు వేదాలు, భగవద్గీత, రామాయణం తెలుపుతున్నాయని, ఇది అక్షర సత్యమని బిడ్డలు గ్రహించాలని తెలిపారు.

విశాలాంధ్ర - చిలమత్తూరు రూరల్ : సత్యసాయి జిల్లా లేపాక్షి మండల కేంద్రంలో మండల కేంద్రంలో సీపీఐ రాజకీయ శిక్షణ తర గతులు జరుగుతున్న నేపథ్యంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ సతీమణి సుజాతమ్మ, జిల్లా కార్యదర్శి వేమయ్య సతీమణి కల్పన, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి ఆధ్వర్యంలో ఘనంగా మాతృ దినోత్సవం జరుపుకొన్నారు. మహిళ యొక్క గొప్పతనాన్ని అంద రికీ అర్థమయ్యేలా చాటి చెప్పారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, జయలక్ష్మి, ఈశ్వరమ్మ, అనిత, భాను, గీతమ్మ, మాధవి, జానకి తదితరులు మహిళలు పాల్గొన్నారు.

చివరి చూపు అందరికీ అందాలి

విశాలాంధ్ర - తనకల్లు : చివరి చూపు అందరికీ అందాలనే ఉద్దేశంతో శీతల శవపేటికను ప్రజలకు అందుబాటులో ఉంచామని వందే మాతరం టీం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తనకల్లు ఎస్ఐ రాంభూపాల్ యాదవ్ హాజరై ఈ సేవను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వందేమాతరం టీం ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ముందు నిలవడంతో పాటు సమాజానికి ఉపయోగపడే పనులు చేస్తున్నారని, మీరు సమయానికి స్పందించి అందించే సహాయం ఎంతోమంది యువతకు ఆదర్శమని, భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు అందించాలని కోరుకుంటూ టీం సభ్యులకు అభినందనలు తెలియజేశారు. టీం సభ్యులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా కరోనా సమయంలో తర్వాత మా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యపై స్పందించి సేవా కార్యక్రమాలు అందిస్తున్నామని, శుభకార్యాలతో పాటు ప్రమాదాలు జరిగినప్పుడు వైద్యం కోసం వేచి ఉన్న వారిని గమ్య స్థానాలకు చేర్చడం తదితర కార్యక్రమాలు మా చేతనైన వరకు చేపడుతున్నామన్నారు. జీవితంలో చావు పుట్టుకలు అత్యంత విలువైనవని , చనిపోయిన తర్వాత చివరి చూపు వారి కుటుంబ సభ్యులు దూర ప్రాంతాల్లో ఉన్నవారికి అందాలని, ఈ శీతల శివపేటికను అందుబాటులో ఉంచామన్నారు.పూర్తిగా సహకరించిన సర్పంచ్ జయమ్మ, చంద్రాలకు టీం సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.వందేమాతరం టీం సభ్యులు శంకు వెంకటరమణ, బాగేపల్లి అశోక్, గోవిందు, బాలకృష్ణ, కొట్టి కుమార్, సద్దగుంట్ల విశ్వనాథ్,బాగేపల్లి శ్రీనాథ్, బాగేపల్లి సుబ్బయ్య, రిపోర్టర్ సీనప్ప, బాగేపల్లి హరి, కార్తీక్,కొండల రమేష్, కొండ్ల భాస్కర్, తమ్మిశెట్టి రవీంద్ర, బొక్క సమ్ నవీన్, ఫ్యాన్సీ స్టోర్ శ్రీనివాసులు, నవీన్, షాకీర్, కసెట్టి రాజు, సుధాకర్, మూర్తి, దేశాయి సత్య పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర - రొద్దం : సత్యసాయి జిల్లా స్థానిక రోద్దకాంబ దేవి ఆలయ పునర్నిర్మాణం కోసం రోద్దం గ్రామానికి చెందిన శ్రీమతి అరుణ కుమారి, కె ఈ. నాగభూషణ కుటుంబ సభ్యులు లక్ష రూపాయలు విరాళం ఆలయ కమిటీ సభ్యులకు ఆది వారం ఆలయ ప్రాంగణంలో అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ వారి కుటుంబ సభ్యులకు రోద్దకాంబదేవి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ప్రార్థిస్తున్నామని తెలియజేశారు.

బహ్మోత్సవాలు ముగింపు వేడుకలు

విశాలాంధ్ర - పెనుకొండ : పెనుకొండ పట్టణంలో వెలసిన లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణబ్రహ్మ రథోత్సవ కార్యక్రమాలు 9వ తేదీ మంగళవారం నుంచి 14వ తేదీ ఆదివారం వరకు బ్రహ్మోత్సవాల భాగంగా అనే కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగించారు.ఆదివారం నాడుకి సుప్రభాతముసేవ, నిత్య ఆరాధన, గోమాత పూజా కార్యక్రమం, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగంతో, పాటుగా విశ్వరూప దర్శనంతో బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ముగింపు చేశారు. ఈ కార్యక్రమాలను వేచ్చం అమర్నాథ్ కుమారులు సుమన్, డాక్టర్ రత్నాకర్, డాక్టర్ పవన్ కుమార్లు కుటుంబ సభ్యులు కలిసి స్వామి వారికి 117వ కళ్యాణ బ్రహ్మరథోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. వీరు ప్రతి ఏడాది స్వామివారికి బ్రహ్మరథోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తారని పురోహితులు రమేష్ స్వామి తెలిపారు. ఈ కార్యక్రమాలన్నిటిని విజయవంతం చేయడానికి ఆలయ పాలకమండలి అధ్యక్షులు యాడికి నాగరాజు, ప్రగతి శ్రీనివాసులు, కన్నా స్వామి, సుధాకర్ గుప్తా, బంగారు శ్రీరాములు, స్వామి వారి భక్తులు ఇతర ఆలయ పెద్దలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రాష్ట్ర క్యాంపియన్ కమిటీ కన్వీనర్‌గా విష్ణువర్ధన్ రెడ్డి

విశాలాంధ్ర - అగళి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్యాంపియన్ కమిటీ కన్వీనర్ గా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర కిసాన్ మోర్చా ఇంచార్జ్ సోమఘట్ట విష్ణువర్ధన్ రెడ్డికి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. విష్ణువర్ధన్ రెడ్డి అఖిలభారత నెహ్రూ యువజన కేంద్ర ఉపాధ్యక్షులుగాను రాష్ట్ర యువ మోర్చా అధ్యక్షులుగా ప్రజా పోరు రాష్ట్ర కన్వీనర్ గాపనిచేసారని, ఏ బాధ్యత అప్పగించిన కూడా ఆ బాధ్యత కు వన్నె తెచ్చే నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి చంద్రశేఖర్ కొనియాడారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్యాంపియన్ కమిటీ కన్వీనర్ గా నియమితులైన సందర్భంగా కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర -తలుపుల: మండల పరిధిలో ఓబులరెడ్డి పల్లి గ్రామ వాస్తవ్యుడు రామచంద్ర కుమారుడు జైరాం అనారోగ్య కారణాల వల్ల మృతి చెందడంతో ఆ కుటుంబం రోడ్డున పడడంతో విషయం తెలిసిన వెంటనే వైఎస్ఆర్సిపి జోనల్ ఇంచార్జ్ డీకే బాబువారి కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సహాయంగా 10000రూపాయలు అందించి వారికి కనీసం ఇండ్లు కూడా లేని దయ నీయమైన పరిస్థితుల్లో ఉండడంతో డీకే బాబు వారికి కోటర్స్ మంజూరు చేయించి ఇస్తానని వారికి హామీ ఇచ్చారు. దీంతో వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. జగన్‌మోహన్‌రెడ్డి, బొట్టు రమణ, పోస్ట్ భాష, శ్రీధర్, పవన్ కుమార్, రవి, వైఎస్సార్సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పేద ప్రజలకు సేవ చేయడంలో తృప్తి ఉంది

విశాలాంధ్ర - ధర్మవరంటౌన్ : పేద ప్రజలకు సేవ చేయడంలోనే తృప్తి ఉందని రోటరీ క్లబ్ అధ్యక్షులు పి. కృష్ణమూర్తి, కార్యదర్శి బి.రామకృష్ణ తెలిపారు. ఆదివారం పట్టణంలోని కోట మున్సిపల్ పాఠశాలలో రోటరీ క్లబ్బు ఆధ్వర్యంలో, శంకరా కంటి ఆసుపత్రి- బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ - అనంతపురం వారి సహకారంతో ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరమును నిర్వహించారు. శంకరా కంటి ఆసువత్రి కోఆర్డినేటర్..., డాక్టర్ మెరు, కంటి రోగులకు ఉచితంగా పరీక్షలను నిర్వహించారు. అనంతరం కంటి పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వారికి తెలియజేశారు. రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు- కృష్ణమూర్తి, రామకృష్ణ, క్యాంపు చైర్మన్- నాగభూషణ మాట్లాడుతూ మానవసేవే మా పరమ వదిగా ఇటువంటి కార్యక్రమాలను చేపట్టడం మాకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాలలోని వందలాది మందికి కంటి చికిత్సలతో పాటు కంటి ఆపరేషన్లు కూడా చేయించడం జరిగిందని వారు తెలిపారు. శిబిరా దాతలుగా కీర్తిశేషులు చిందులూరు పద్మావతి, కీర్తిశేషులు చిందులూరు సత్యనారాయణల జ్ఞాపకార్థం వీరి కుమారులు మల్లికార్జున, రాఘవేంద్ర, కేదార్నాథ్, వారి కుటుంబ సభ్యులు -సత్య కృపా సిల్క్స్ -ధర్మవరం వారు నిర్వహించడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు. ఈ శిబిరానికి ప్రత్యేకంగా స్థానిక రిటైర్డ్ కంటి వైద్యాధికారి నరసింహులు రోగులకు కంటి చికిత్సల ను చేసి, కంటిపట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. ఈ శిబిరంలో మొత్తం 278 మంది రోగులు హాజరుకాగా ఇందులో 192 మంది కంటి ఆపరేషన్లకు ఎంపిక కావడం

జరిగిందని, వీరందరికీ బెంగుళూరులో ఉచితంగా కంటి ఆపరేషన్‌తో పాటు రవాణా సౌకర్యం కూడా కల్పిస్తామని తెలిపారు. ఈ శిబిరానికి రవాణా సౌకర్యమును ఉచితంగా కల్పించిన దాతలు కీర్తిశేషులు ఉలిక్కిరెడ్డి కుమారులు రామచంద్రారెడ్డి వారి మిత్రులు వ్యవహరించడం జరిగిందన్నారు. దాతలతో పాటు డాక్టర్ మేరు, శంకర కంటి ఆసుపత్రి కోఆర్డినేటర్ శివ ప్రకాష్ లను రోటరీ క్లబ్ వారు ఘనంగా సత్కరించారు. నరేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి రత్నశేఖర్ రెడ్డి శివయ్య సోలిగాల వెంకటేశులు సుదర్శన్ గుప్తా పెరుసాల్దాస్ సత్రశాల ప్రసన్న కుమార్ మనోహర్ గుప్తా ఆదర్శ సేవా సంఘం కృష్ణమూర్తి పోస్టల్ నాగభూషణ, రిటైర్డ్ కంటి వైద్యాధికారిడాక్టర్‌నరసింహులు పాల్గొన్నారు.

ఉద్యోగుల ఆవేదనను చెబుదాం

విశాలాంధ్ర-పెనుకొండ : ఆదివారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే శంకరనారాయణ కు ఆంధ్ర ప్రదేశ్ అమరావతి జేఏసీ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు ఉద్యోగుల ఆవేదనను చెబుదాం కార్యక్రమం ద్వారా ఉద్యోగులు ఎదు

ర్కొంటున్న సమస్యలు గత నాలుగు సంవత్సరాల నుంచి ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన ఉద్యోగుల సమస్యలు తీర్చకుండా కాలయాపన చేస్తున్నందున రాష్ట్రంలో ఉన్న 175మంది ఎమ్మెల్యేలకు 25మంది ఎంపీలకు ఉద్యోగుల ఆవేదనను చెబుదాం కార్యక్రమం చేపట్టి ఎమ్మెల్యేలు, ఎంపీల ద్వారా ఉద్యోగుల సమస్యలను తెలియజేసి ఉద్యోగుల సమస్యలను వినతి పత్రంలో అందజేశారు. సమస్యలు పరిష్కరించకుండా పోతే 30వ తేదీ నుంచి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు ప్రభుత్వము ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని ఆ విషయాన్ని ప్రజాప్రతినిధుల ద్వారా శాసన సభ్యుల ద్వారా సమన్వయం చేసుకోవే విధంగా వివరించి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరామని ఆయన తెలిపారు ఆయనతో పాటుగా మైనుద్దీన్, గిరిధర్, పద్మనాభరావు, గోవింద నాయక్, ప్రభావతి, డివిజన్లో ఉన్న అన్ని జేఏసీల ఉద్యోగులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం

విశాలాంధ్ర - కొత్తచెరువు : వీఆర్ఏల సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని వీఆర్ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ పెద్దన్న తెలిపారు. పుట్టపర్తి తాహసిల్దార్ కార్యాలయం వద్ద ఆదివారం శ్రీ సత్యసాయి జిల్లా వీఆర్ఏల సమావేశం నిర్వహించి నూతన జిల్లా కమిటీని ఎంపిక చేశారు. అధ్యక్షులుగా సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా ప్రసాదు, కోశాధికారిగా పెద్దన్న, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు అంజనప్ప, ఉపాధ్యక్షులు ఓబుల పతి, నరసింహులు, పెద్దన్న, నాగరాజు, లక్ష్మీ నరసప్ప, సహాయ కార్యదర్శులుగా శివప్ప, లక్ష్మీపతి, సుబ్బరాయుడు ఎన్నుకోబడ్డారు. వీఆర్ఏల సమస్యలు పరిష్కారం కోసం ఐకమత్యంతో పోరాటాలు నిర్వహించి సాధించుకోవాలని సూచించారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - ధర్మవరంటౌన్ : పట్టణంలోని పలు దేవాలయాల్లో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా భక్తాదులతో ఆలయాలు సందడి నెలకొన్నాయి.గొట్లూరు గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయం, పట్టణంలోని లింగిశెట్టిపాళ్యం కొత్తపేటలోని సీతా రామాంజనేయ దేవాలయం పుట్టపర్తి రోడ్డులో గల పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం పేరు బజారులో గల శ్రీరామ మందిరం పోతుకుంట రోడ్డు లో గల ఆంజనేయ స్వామి దేవాలయం, చెరువు కట్ట వద్ద గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం లో ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తాదులు ప్రత్యేక పూజలను అర్చకుల నడుమ నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలకు జలాభిషేకం, పంచామృతా భిషేకము, చందన అభిషేకం, అర్చనలు, వడమాల లాంటివి నిర్వహిస్తూ, ఆంజనేయ స్వామి సంకీర్తనలు చేశారు. ఆంజనేయ స్వామి రాతి విగ్రహాలకు తమలపాకులు, తులసి ఆకులు, వివిధ పూలలతో తయారుచేసిన పూలమాలలు యొక్క అలంకరణ భక్తాదులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మండల పరిధిలోని మల్కాపురం గ్రామంలో గ్రామ పెద్దల సహకారంతో ఆంజనేయ స్వామికి అభిషేకం, ఆకు పూజ నిర్వహిస్తూ సాయంత్రం అన్నమయ్య సేవా మండలి వారిచే అన్నమయ్య సంకీర్తనలు, గ్రామం వారిచే శ్రీరామ చెక్కభజనలు నిర్వ హణ భక్తాదులను విశేషంగా ముగ్దులు చేసింది. పట్టణంలోని కొత్తపేట సీతారామాంజనేయ దేవాలయంలో ప్రత్యేకపూజలతో పాటు అన్నదానకార్యక్రమాన్ని నిర్వహించారు.

ధర్మవరంటౌన్ : పట్టణంలోని శ్రీ స్వయంభు కాలభైరవ స్వామి ఆలయ సన్నిధిలో ఆదివారం హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఉన్నఅభయాంజనేయస్వామి విగ్రహం వద్ద పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. పూజారి ధనుంజయ్ ఆచారి ఆధ్వర్యంలో ఉదయం నుంచి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణ కౌన్సిలర్ కాచర్ల లక్ష్మి, అంజి దంపతులు ఆధ్వర్యంలో మధ్యాహ్నం 12గంటల నుంచి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి ఎదుట దీపోత్సవం నిర్వహించారు. ఉదయం నుంచిభక్తులు తరలివచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయం వద్ద సందడి వాతావరణం నెలకొంది.

బత్తలపల్లి : హనుమాన్ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం మండలం పరిధిలోని పోట్లమర్రి గ్రామంలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం,బత్తలపల్లిలోని ఆంజనేయస్వామి దేవాలయం, మాల్యవంతంలో ఉన్న శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాల్లో స్వామివారి మూలవిరాట్ ను ప్రత్యేకంగా పుష్పాలతో అలంకరించి ఆకు పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అన్ని దేవాలయాలు కూడా భక్తులతో కితకితలాడాయి.

నల్లచెరువురూరల్ : మహావీర్ హనుమాన్ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా ఉన్న ఆలయాల్లో భక్తి శ్రద్ధలతో నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని నల్లగుట్ట హనుమాన్ ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి పురవీధుల గుండా హనుమాన్ చిత్రపటంను ఊరేగించారు. దారి పొడువునా టెంకాయలు కొడుతూ స్వామివారిని దర్శించుకున్నారు. అన్నదానం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. గురుస్వామి, రొద్దం మనోహర్ రెడ్డి, మంజు, మహేష్, గంగా, ఆంజనేయులు రెడ్డి, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : హిందూపురం మండలం కిరికెర పంచాయితీ బసవనపల్లిలో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. గ్రామస్తులు, చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ కాషాయ జెండాలను చేతబూని, జై హనుమాన్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో విశేష పూజలు చేయించిన భక్తులు గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. జై హనుమాన్ జై జై హనుమాన్ అంటూభక్తులను ఆకర్షింపజేశారు. యువకులు ప్రతి ఏటా బసవన్నపల్లిలో హనుమాన్ జయంతి పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు ఆనవాహిక నిర్వహిస్తారు. శోభా యాత్రలో పాల్గొన్న గ్రామస్తులు భక్తులందరికీ గ్రామస్తుడు నాగభూషణ్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామ పెద్దలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కొత్తచెరువు : కొత్త చెరువులోనే కాలువ గడ్డ ఆంజనేయ స్వామి మరువ ఆంజనేయస్వామి దేవాలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 6గంటల నుండి గణపతి పూజ, నవగ్రహాల పూజ, అభిషేకం, అలంకరణ, మంగళహారతి కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. గ్రామంలోనే ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి విచ్చేసి కాలువ గడ్డ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ దివ్య తేజ, కమిటీ సభ్యులు ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయక సహహారా లు అందిస్తామన్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు భక్తుల కు అందజేశారు.జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్య దర్శి సామకోటి ఆదినారాయణ, మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ పవన్, కన్వీనర్ వలికి శ్రీనివాసులు, టిడిపి నాయకులు, కేశప్ప, శంకర, మాధవి, రాధా పాల్గొన్నారు.

రొద్దం : సత్యసాయి జిల్లా హనుమాన్ జయంతి సందర్భంగా పెద్ద ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం ఆంజనేయ స్వామి మాలధారణ స్వాముల ఇరుముడి కార్యక్రమం అర్చకులు గిరీష్ స్వామి, వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాల బాలికలు, యువకులు, వృద్ధులు దాదాపు 150 మంది ఆంజనేయస్వామి మాలను 48 రోజులుగా భక్తిశ్రద్ధలతో ఆచార నియమాలతో దేవాలయ ప్రాంగణంలోని వసతులు ఏర్పరచుకొని, ఎల్లవేళలా భక్తి పాటలు భజనలతో స్వాములు మాల ధారణ చేపట్టారు. ఇరుముడి కార్యక్రమం అనంతరం గ్రామంలో సీతారాముల ఉత్సవ విగ్రహాలు ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాలు ప్రత్యేక అలంకరణల మామిడి తోరణాలు ప్రత్యేకంగా అలంకరించి స్వాములను బ్యాండ్ మేళాలు, డప్పుల వాద్యాలతో బానిసంచా పెంచుకుంటూ దేవతల వేషధారణలతో బాక్సింగ్ లైట్ లతో టాక్టర్లపై ఉత్సవ విగ్రహాలు ఏర్పాటు చేసి పురవీధుల గుండా సాంకృతిక కార్యక్రమాలు భక్తి పాటలు నృత్యములతో ఊరేగింపు నిర్వహించారు. మాలధారణ స్వాములు, వారి కుటుంబ సభ్యులు, బంధువులు, పెద్ద ఎత్తున భక్తాదులు పాల్గొన్నారు.

పెనుకొండ : పెనుకొండ మండల పరిధిలో అనేక గ్రామాలలోనూ పట్టణంలోనూ ఆంజనేయస్వామి దేవాలయాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ ప్రాంతంలో కృష్ణదేవరాయలు పరిపాలించిన ప్రాంతం కాబట్టి ఆంజనేయ స్వామి దేవస్థానాలను ఎక్కువగా నిర్మించారు. ఆదివారం హనుమాన్ జయంతి సందర్భంగా అన్ని ఆలయాలలోనూ స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. కొన్ని దేవాలయాల్లో హోమాలు, యజ్ఞలు చేస్తూ అన్నదాన కార్యక్రమాలు చేస్తూ స్వామివారిని వివిధ రూపాలలో అలంకరించి పూజలు నిర్వహించారు.

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ

సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి జిల్లా పర్యటన

విశాలాంధ్ర-పుట్టపర్తి : పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి ఈనెల 15వ తేదీన సోమవారం జిల్లాలో పర్యటించనున్నారు. జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈనెల 15వ తేదీన ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు ఎన్ఆర్ఈజీఏ (నేషనల్ రూరల్ ఎంప్లాయ్మెంట్ గ్యారెంటీ యాక్ట్) స్కీం పై రివ్యూ నిర్వహించనున్నారు. హిందూపురం నియోజకవర్గం లోని చిలమత్తూరు మండలంలో పలు సచివాలయాలను, వైఎస్సార్ జగనన్న కాలనీలను/ పంచాయతీ రోడ్లను/ ఆర్డబ్ల్యూఎస్ స్కీం లపై రివ్యూ నిర్వహించనున్నారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి స్థానిక ఎమ్మెల్సీలు, గ్రామ సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీ, జడ్పిటిసిలు, మార్కెట్ యార్డ్ చైర్మన్ లతో ఆయన ఇంటరాక్ట్ కానున్నారు. రాత్రికి హిందూపురం గెస్ట్ హౌస్ లో బస చేయనున్నారు.

గీతం సేవా ట్రస్ట్ మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్ : పట్టణంలోని శివానగర్లో గల దిమ్మెలా సెంటర్ వద్ద ఆదివారం హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా గీతం సేవా ట్రస్ట్ సభ్యుల వారు దాదాపు 15 వేల మందికి పైగా మజ్జిగ పంపిణీ నిర్వహించారు. ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ తేరు పండుగ, శ్రీరామనవమి, రథసప్తమి, శ్రీకృష్ణ జయంతి, తదితర పండుగలలో కూడా ప్రజల యొక్క సేవా కార్యక్రమాలు చేయడం మాకెంతో సంతోషాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. ముమ్ముందు కూడా పట్టణంలో మరిన్ని ప్రజా సేవా కార్యక్రమాలను చేపడతామని తెలిపారు.

పాము కాటుతో తోటమాలి మృతి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్ : పట్టణంలోని శారదా నగర్ కు చెందిన నాగులయ్య కుమారుడు కదిరయ్య(80) ఆదివారం ఉదయం దినచర్యలో భాగంగా మార్కెట్ యార్డ్ వద్ద సమీపంలో గల పర్వతయ్య వ్యక్తి యొక్క మామిడి తోటలో పనిచేస్తున్నాడు. అనుకోకుండా శనివారం రాత్రి తన ఇంటి వద్ద నుండి మామిడి తోటలోకి వెళుతూ ఉండగా దారి మధ్యలో ప్రమాదవశాత్తు పాము కరిచి మృతి చెందాడు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించినతర్వాత అప్పటికే మృతి చెందాడని వారు తెలిపారు. తదుపరి టూ టౌన్ సిఐ రాజా కేసు నమోదు చేసుకుని సవ పరీక్ష అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు కలరు. ఈ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని కుటుంబ సభ్యులు, బంధువులు స్థానికులు కోరుతున్నారు.

108 డ్రైవర్‌కు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - ఎన్పికుంట : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన 108 వాహన డ్రైవర్ లోకేష్‌ను ఆదివారం భారతీయ జనతా పార్టీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు వజ్ర భాస్కర్ రెడ్డి పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు.

గత రెండు వారాల క్రితం కదిరి సమీపంలోని కమతం పల్లి వద్ద జరిగిన బస్సు, అంబులెన్స్ 108 వాహనం ప్రమాదవశాత్తు ఢీ కొట్టుకున్న ప్రమాదంలో నంబులపూల కుంట మండలం ముండ్లవారిపల్లి గ్రామానికి చెందిన అంబులెన్స్ డ్రైవర్ లోకేష్ తీవ్రంగా గాయపడి రెండు కాళ్లు విరిగి అనంతపురంలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయాన్ని తెలుసుకొని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం కొంత ఆర్థిక సహాయం అందించటం జరిగింది. అలాగే 108కు సంబంధించిన జిల్లా అధికారులతో ఫోన్లో మాట్లాడి లోకేష్ కుటుంబం కటిక పేదవారు అని తగిన న్యాయం చేయాలని చెప్పడం జరిగింది. లోకేష్ వైద్య ఖర్చులకు అవసరమైతే సాయం చేయడానికి ముందు ఉంటామని ఆ కుటుంబానికి బీజేపీ నాయకులు హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో మైనారిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబ్జాన్, ఇంతియాజ్, ఖలీల్ తదితరులు ఉన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర - ఎన్పికుంట : మండల పరిధిలోని మర్రికొమ్మదిని పంచాయతీ జవుకులలో ఆదివారం జరిగిన వివాహ కార్యక్రమానికి వైసిపి నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసులురెడ్డి, వైసిపి నాయకులు బత్తల హరిప్రసాద్, లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు లోకేశ్వర్‌రెడ్డి,కదిరిపట్టణఅధ్యక్షులు కేఏస్ బావుద్దిన్‌లు నూతన వధూవరులను ఆశీర్వదించారు. జవుకుల గ్రామానికి చెందిన రాజగోపాల్ రెడ్డి కుమారుడు రాంప్రసాద్ రెడ్డి వివాహ వేడుకకు వైసిపి నాయకులుతో పాటు మండల నాయకులు తరలివచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించారు. మాజీ సర్పంచ్ శివారెడ్డి, వైసిపి నాయకులు వెంకటేష్, తిరుమల నాయుడు, వాటర్ షెడ్ చైర్మన్ ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.